# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 14 మార్చి 2024









## కచ్చితంగా గెలిచి తీరాలి

* ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలోనూ అప్రమత్తంగా అడుగులు వేయాలి
* కక్ష సాధింపు... అరాచకాలను నమ్ముకున్న పార్టీతో పోరాడుతున్నాము
* ఏ విధమైన ఒత్తిళ్ళు వచ్చినా మరుక్షణమే పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకురండి
* పార్టీ అభ్యర్థులు, నాయకులతో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 2024 ఎన్నికలు ఆంధ్ర ప్రదేశ్ గతిని మారుస్తాయి... ఈ ఎన్నికల్లో మన కూటమి పోరాడుతున్నది అరాచకాన్ని, హింసను, కక్ష సాధింపునీ నమ్ముకున్న పార్టీతో అని మరచిపోవద్దు అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ అభ్యర్థులు, నాయకులతో తెలియచెప్పారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచి తీరాలి అని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థులు, కొందరు ముఖ్య నాయకులతో బుధవారం ఉదయం నుంచీ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖాముఖీ చర్చించారు. శ్రీ కందుల దుర్గేష్ (నిడదవోలు), శ్రీ పంతం నానాజీ (కాకినాడ రూరల్), శ్రీ బత్తుల బలరామకృష్ణ (రాజానగరం), శ్రీమతి లోకం మాధవి (నెల్లిమర్ల)లతోపాటు శ్రీ పులపర్తి రామాంజనేయులు, శ్రీ బొమ్మిడి నాయకర్, శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, శ్రీ పత్సమట్ల ధర్మరాజు, శ్రీ దేవ వరప్రసాద్, శ్రీ పంచకర్ల రమేష్ బాబు, శ్రీ వంశీకృష్ణ యాదవ్, శ్రీ సుందరపు విజయ్ కుమార్, శ్రీ ఆరణి శ్రీనివాసులుతో ఈ రోజు చర్చించారు. ఈ సందర్భంగా వారికి ఎన్నికల నియమావళి, నామినేషన్ దాఖలు నుంచి పోలింగ్ వరకూ ఉండే వివిధ దశలు, నియమ నిబంధనలు, పొందాల్సిన అనుమతులను తెలియచేసే పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రక్రియలో వ్యూహాత్మకంగా ముందుకువెళ్లాలని... టీడీపీ, బీజేపీ నాయకులు, శ్రేణులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ప్రతి దశలోనూ అభ్యర్థులు, నాయకులు, శ్రేణులు అప్రమత్తంగా అడుగులు వేయాలని సూచించారు. ఏ విధమైన ఒత్తిళ్ళు వచ్చినా తక్షణమే పార్టీ కేంద్ర కార్యాలయం దృష్టికి తీసుకురావాలని తెలిపారు.




## ఉమ్మడి ప్రభుత్వంలో సాధారణ, మధ్యతరగతి ప్రజల ఉన్నతికి పటిష్ట ప్రణాళిక



* వైసీపీ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ బిల్లులు కూడా సక్రమంగా చెల్లించడంలేదు
* రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య భరోసా లేదు
* జనసేన క్రియాశీలక కార్యకర్తల ప్రమాద బీమా పథకం ఒక మహాయజ్ఞం
* వైసీపీ నాయకుడు కార్యకర్తల కోసం జేబు నుంచి ఒక్క రూపాయి తీసింది లేదు
* 62 మంది క్రియాశీలక కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులు అందించిన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు

శతఘ్ని న్యూస్: 'విద్య, వైద్యం, ఉపాధి అనేవి జనసేన పార్టీకి అత్యంత ప్రధానమైనవి. సామాన్యులకు నిత్యం అవసరమయ్యే ఈ మూడు అంశాలను అధికారంలో ఉన్న పార్టీ గాలికొదిలేసింది. ఎలాంటి అధికారం లేకపోయినా పార్టీ కార్యకర్తలకు భరోసా ఇస్తున్నారు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు. పార్టీ కోసం కష్టపడిన జన సైనికులు, వీరమహిళలకు భరోసా ఇచ్చేలా ప్రపంచంలోనే ఎవరూ తీసుకురాని విధంగా పార్టీ కార్యకర్తల కోసం తీసుకొచ్చిన గొప్ప పథకం క్రియాశీలక కార్యకర్తల బీమా పథకం' అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో వేర్వేరు ప్రమాదాల్లో 62 మంది క్రియాశీలక సభ్యులు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబాలను బుధవారం సాయంత్రం మంగళగిరి పార్టీ కార్యాలయంలో పరామర్శించారు. ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున రూ.3.10 కోట్ల విలువైన బీమా చెక్కులు అందించారు. పార్టీ తరపున కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ... "రాబోయే జనసేన, తెలుగుదేశం, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేసేలా ప్రణాళికలు ఉంటాయి. ఆపద కాలంలో సామాన్యుడు ఆస్పత్రి బిల్లులు కట్టుకోవడానికి ఆస్తులు అమ్ముకునే పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయి. దానిని మార్చేలా వచ్చే ప్రభుత్వంలో వైద్యం గురించి కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ బిల్లులు వందల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని ఇప్పటి వరకు క్లియర్ చేయలేదు. పేదలకు సరైన వైద్యమందించే సదుపాయాలు రాష్ట్రంలో లేవు. వీటికి వచ్చే ప్రభుత్వంలో కచ్చితంగా పరిష్కారం చూపుతాం. రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో సాధారణ, మధ్యతరగతి ప్రజల ఉన్నతికి పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పార్టీకి కష్టపడిన కార్యకర్తల సంక్షేమానికే ఇంత ప్రాధాన్యం ఇచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర ప్రజల జీవితాలకు పూర్తి స్థాయి భరోసాను ఇస్తారు. కచ్చితంగా ఈ ప్రభుత్వం పతనమైన తరువాత రాష్ట్రానికి నవశకం రాబోతోంది. జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తల కష్టాన్ని అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడు గుర్తుపెట్టుకుంటారు.

* శ్రీ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర గతి మారుతుంది

కార్యకర్తల కోసం సొంత డబ్బులు వెచ్చించే శ్రీ పవన్ కళ్యాణ్ గారి లాంటి నాయకుడు రాష్ట్రానికి నాయకత్వం వహిస్తే రాష్ట్ర గతి మారుతుంది. ఇప్పటి వరకు జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తల మృతికి సంబంధించి 255 మందికి పైగా బీమా చెక్కులను అందించాం. కార్యకర్తల కుటుంబాలకు బీమా చెల్లించి కుటుంబ సభ్యులను ఆదుకునే విధానం జనసేన పార్టీలోనే ఉంది. వైసీపీ అధినేత కార్యకర్తల మేలు కోరి ఒక్క రూపాయి కూడా తమ జేబులో నుంచి ఖర్చు చేసిన దాఖలాలు లేవు. జనసేన పార్టీలో క్రియాశీలక కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5 లక్షలు, గాయపడి ఆసుపత్రి పాలయ్యే వారికి రూ. 50 వేల వరకు ప్రమాద బీమా అందజేయడం జరుగుతోంది. క్రియాశీలక కార్యకర్తలకు ప్రమాద బీమా అందజేసే కార్యక్రమం 2021 లోనే ప్రారంభించడం జరిగింది. ఇప్పటి వరకూ ప్రమాదవశాత్తు మరణించిన 255 కుటుంబాలకు రూ. 5 లక్షలు చొప్పున, గాయపడిన 353 కుటుంబాలకు రూ. 50 వేలు చొప్పున మొత్తం రూ.14.21 కోట్లు అందజేయడం జరిగింది. ప్రమాదవశాత్తు మరణించే కుటుంబాలకు బీమా సొమ్ము భరోసాగా నిలుస్తుంది. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన సంపాదన నుంచి కోట్ల రూపాయలు క్రియాశీలక కార్యకర్తల ఇన్సూరెన్స్ కోసం వెచ్చిస్తున్నారు. ఇటీవల ఇన్సూరెన్స్ రెన్యూవల్ కోసం కార్యకర్తలపై ఒక్క రూపాయి కూడా భారం వేయకుండా కోట్ల రూపాయలు తమ సొంత డబ్బు చెల్లించారు. ఈ ఏడాది 6 లక్షల మందికి పైగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు. 13 వేల మంది వాలంటీర్లు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారని" అన్నారు. బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు శ్రీ పంచకర్ల రమేశ్ బాబు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం


గురువారం, 14 మార్చి 2024




## రాజానగరం నియోజకవర్గంలో వైస్సార్సీపీకి భారీ షాక్



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గంలో అధికార వైసీపీ పార్టీ ఖాళీ అవుతోంది. ఆ పార్టీ పనితీరు విధానాలు నచ్చకపోవడంతో అనేకమంది నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడుతున్నారు. సేవే రాజకీయంగా కొనసాగిస్తూ ప్రజల్లో నమ్మకమైన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న జనసేన నాయకులు బలరామకృష్ణ వైపు వారంతా మొగ్గుచూపుతున్నారు. ఈ దిశలోనే నిత్యం ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరుతున్నారు. రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామంలో భారీగా చేరికలు జరిగాయి. వైస్సార్సీపీ ప్రదాన నాయకులు, కార్యకర్తలు 25 మంది వైసిపి పార్టీని విడిచిపెట్టి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ రాజానగరం నియోజకవర్గ జనసేన ఇంచార్జి జనసేన-టిడిపి ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ పార్టీ కండువాలు కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, బెజవాడ చిట్టిబాబు, శీలం సత్తిబాబు, ఆకుల పురుషోత్తం, వీరాతి పాండురంగ, నల్లమోలు చంద్రావతి, బోనం సతీష్ కుమార్, ఆకుల లక్ష్మి, యర్రంశెట్టి భవాని, బెజవాడ వెంకటలక్ష్మి తదితరులు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన, టీడీపీల పొత్తు అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారంతా స్పష్టం చేశారు. జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి, స్థానికంగా బత్తుల బలరామకృష్ణ పనితీరుపై నమ్మకంతో వైసిపి పార్టీని వీడి జనసేన పార్టీలో చేరినట్లు వారంతా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.




## జనసేన పార్టీ మొక్కల పంపిణీ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: శేరిలింగంపల్లి, జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంఛార్జి డాక్టర్ మాధవరెడ్డి ఆదేశాల మేరకు మియాపూర్ డివిజన్ అద్యక్షులు హరినాయక్ నాయకత్వంలో స్థానిక మియాపూర్ డివిజన్ లోని నడిగడ్డ తండా నందు మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పర్యావరణాన్ని పరిరక్షించే విధానమే సిద్ధాంతంగా ఉన్న ఏకైక పార్టీ జనసేన పార్టీ అటువంటి సిద్దాంతాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజారోగ్యాన్ని ప్రాథమిక అంశంగా తీసుకొని మొక్కల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసిన మియాపూర్ డివిజన్ అధ్యక్షులు హరి నాయక్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ డివిజన్ కోఆర్డినేటర్లు వీర మహిళలు, జనసైనికులు పాల్గొని విజయవంతం చేయటం జరిగింది.



## నరసాపురంలో జనంలోకి జనసేన

శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం, నరసాపురం పట్టణం, జనసేన పార్టీ కార్యాలయం దగ్గరి నుంచి నరసాపురం మెయిన్ రోడ్(మార్కెట్) వరకు జనంలోకి జనసేన కార్యక్రమాన్ని నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి బొమ్మిడి నాయకర్ సతీమణి శ్రీమతి సునీత మరియు వారి కుమార్తె చిరంజీవి శ్రేయ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, వతాడి కనకరాజు, నిప్పులేటి తారకరామారావు, గంటా కృష్ణ, గణేశ్న శ్రీరామ్, వాతాడి రమేష్, మైల వసంతరావు, వట్టిప్రోలు సతీష్, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, పోలిశెట్టి సాంబ, తోట నాని, పోలిశెట్టి నళిని, వలవల సావిత్రి, తోట అరుణ, కొప్పాడి కృష్ణవేణి, బొమ్మిడి సూర్యకుమారి, భారతి సురేష్ మరియు నియోజకవర్గ జనసేన – టిడిపి – బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హర్ ముస్లిం జనసేన-టీడీపీ కె సాత్ 10వ రోజు

శతఘ్ని న్యూస్: చంద్రగిరి, పదవ రోజు హర్ ముస్లిం జనసేన – టీడీపీ కె సాత్, ఒక్క అవకాశం జనసేన-టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్తి నాని అన్న కోసం పదవ రోజు పాకాల మండలం, పూర్ పేట నందు కార్యక్రమం నిర్వహించి ఇపుడున్న ఈ వైసీపీ ప్రభుత్వం ఏవిధంగా ముస్లిం సోదరులను మోసం చేస్తోంది అనేది వివరించి జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం, పవన్ కళ్యాణ్ ఆశయాలు, చంద్రబాబు విజన్ మన రాష్టనికి ఎంత అవసరమో, మరీ ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పులివర్తి నాని గెలుపు ముస్లిం సోదరులకు ఎంత అవసరమో, ప్రజల అండ దండలతో జనసేన-టీడీపీ ప్రభుత్వం ఏర్పడి నాని చంద్రగిరి నియోజకవర్గంలో గెలిస్తే ముస్లింలకు జరిగే మేలు వివరించి ముందుకు సాగడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన – టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 14 మార్చి 2024







## బొర్రారెడ్డిపై పోలీసులు వెంటనే చర్య తీసుకోవాలి: ఇమ్మడి కాశీనాథ్

శతఘ్ని న్యూస్:  ప్రకాశం జిల్లా, మార్కాపురం నియోజకవర్గం, తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామ పంచాయితీ కందల్లపల్లి గ్రామ జనసేన కార్యకర్త అప్పాల బ్రహ్మతేజ కుమార్ నాయుడు ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుతున్నాడనే అక్కసుతో అతని భార్యను, కుటుంబాన్ని, కులాన్ని తీవ్రంగా దూషిస్తూ ఆత్మహత్యకు పాల్పడేలా చేసిన వైసీపీ సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి అలియాస్ బొర్రారెడ్డిపై పోలీసులు వెంటనే తగిన చర్య తీసుకోవాలని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ తెలియజేయడం జరిగింది. అలాగే ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు జనసేన కార్యకర్త అప్పాల బ్రహ్మతేజ కుమార్ ని పరామర్శించిన ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు ఆవుల వెంకట్, పోతలపాడు గ్రామ జనసేన నాయకులు నాగూల్ మీరా మరియు మార్కాపురం జనసేన నాయకులు.



## తాడిపత్రిలో జెసి అస్మిత్ రెడ్డి ప్రచారం


శతఘ్ని న్యూస్: తాడిపత్రి, తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జి జెసి అస్మిత్ రెడ్డి 3, 4 వార్డులలో ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నరసింహ చారి, వైస్ ప్రెసిడెంట్ హర్షద్ అయూబ్, గోపాల్, కార్యదర్శి ఇమామ్ వలి మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




## ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి మాత్రం శూన్యం

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లి గూడూరు మండలం పేదూరు – చింతోపు లింక్ రోడ్డును బుధవారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు ఓట్లేసి గెలిపిస్తే కనీసం సర్వేపల్లి నియోజకవర్గంలో ఏ విధంగా కూడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. 15 సంవత్సరాల క్రితం వేసినటువంటి పేదూరు – చింతోపు లింక్ రోడ్డు రైతులకు ఉపయోగపడే రోడ్డు, అదేవిధంగా పేదూరు గ్రామస్తులకు ఉపయోగపడే రోడ్డు, అస్తవ్యస్తంగా తయారై ఉంటే కనీసం గుంటలను కూడా పూడ్చిన పరిస్థితి లేదు. ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నాడు. మరి ఆనాడు ఏం చేశాడో తెలియదు, మరి ఐదు సంవత్సరాల నుంచి అధికార పక్షంలోకి వచ్చాడు రెండున్నర సంవత్సరాలు నుంచి మంత్రిగా ఉన్నాడు. మరి ఈ రోడ్డు నిర్మాణం గురించి ఎందుకు పట్టించుకోలేదు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలందరినీ కూడా నేను ఒకటే కోరుతా ఉన్న ప్రస్తుతం జరగబోయే ఎన్నికలలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కలిసి ఉమ్మడి అభ్యర్థిని ప్రజా ప్రభుత్వంలో భాగంగా అత్యధిక మెజార్టీతో గెలిపించండి. సర్వేపల్లి నియోజకవర్గం సమస్యలని పరిష్కరిస్తాం అదేవిధంగా ఈ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి గారికి డిపాజిట్లు కూడా లేకుండా ఓడించి ఇతను చేసినటువంటి అవినీతి అక్రమాలకు చెక్కు పెట్టడానికి ఇదొక్కటే మార్గం. కాబట్టి అందరూ కూడా మనస్ఫూర్తిగా ఒక్కసారి ప్రజా ప్రభుత్వాన్ని దీవించండి ఆదరించండి. మీకు ఎప్పుడు కూడా అండగా ఉంటామని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తూ మరొక్కసారి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల ప్రజలారా కళ్ళు తెరవండి. ఈ అవినీతి, అరాచకపు పాలన నుంచి సర్వేపల్లి నియోజకవర్గాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని, వెంకటాచల మండల కార్యదర్శి శ్రీహరి, టీపీ గూడూరు మండల ఉపాధ్యక్షుడు కల్తిరెడ్డి శ్రీనివాసులు, రవి గౌడ్, గణేష్ గౌడ్, వినయ్, వినోద్, శరత్, నిఖిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.





శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 14 మార్చి 2024






# మఠం భూములను కాపాడి పేద ప్రజలకు న్యాయం చేయాలి: చంద్రగిరి జనసేన

శతఘ్ని న్యూస్: చంద్రగిరి, తుమ్మలగుంట మఠం భూములపై అవినీతికి పాల్పడుతున్న హతిరాంజి మఠం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రమేష్ నాయుడు మరియు ఏఈఓ శ్రీనివాసులు రెడ్డిల మీద తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని చంద్రగిరి జనసేన నాయకులు డిమాండ్ చేసారు.

హథీరాంజీ బాబాకు తిరుమల శ్రీవారు బందీ అయితే. మఠం అధికారులు మాత్రం వైకాపా నేతలకు బందీ అయ్యారు. విలువైన భూములు అధికార పార్టీ నేతల కబంధ హస్తాల్లోకి చేరాయి. తుమ్మలగుంట మఠానికి చెందిన రూ.వేల కోట్ల ఆస్తులు పరాధీనంలోనే ఉన్నాయి. మఠం భూముల్లోని ఆక్రమణలు తొలగించాలని గతంలోనే కలెక్టర్ ఆదేశించినా కేవలం పేదల ఇళ్లను కూల్చి పెద్దలకు దాసో హమయ్యారు.

పేదలను కొట్టి, పెద్దలకు తలవంచి..!

మఠం భూములపై నేతల పెత్తనం, సొమ్ము చెల్లిస్తే అక్రమాలకు అనుమతిస్తూ భవనాన్ని నిర్మించారు. నిర్మాణ ప్రారంభంలో అడ్డుకోవాల్సిన అధికారులు సదరు వ్యక్తి తనకు అనుకూలంగా స్టే తెచ్చుకునే వరకు వేచి ఉన్నారని సమాచారం. అతని సోదరుడు గోదామును నిర్మించి విక్రయించారు. తర్వాత అక్కడ భూమి విలువ పెరగడంతో తనకు ఇవ్వాలని కొన్నవారిపై ఒత్తిడి తెచ్చారు. వారు ససేమిరా అనడంతో కొట్టించారనే ఆరోపణలున్నాయి. మఠం భూమిలో ముగ్గురు పోలీస్ ఇన్స్పెక్టర్లకు సైతం స్థలాలు ఉన్నట్లు సమాచారం. ఒక జిల్లా స్థాయి అధికారికీ, ఒక వైస్ ఎంపీపీ, మరో వైకాపా సర్పంచి కుటుంబీకులు.

పవిత్ర పుణ్యక్షేత్రం అయిన తిరుపతి – తిరుమల పరిసర ప్రాంతాలలో ఉన్న హతిరాంజీ మఠంకు సంబంధించిన భూములను అన్యాక్రాంతం చేసేవిధంగా రమేష్ నాయుడు వ్యవహరిస్తున్న తీరు తుమ్మలగుంట లోని మఠం భూములకు మరియు పేద ప్రజలకు హాని కలిగించే విధంగా ఉండడం, అలాగే వేల సంవత్సరాల క్రితం దళారుల చేతిలో మోసపోయి తుమ్మలగుంటలోని సర్వే నంబర్ 68, 74/2, 75, 77/2, 78/2, 88/1, 88/2, 93/2,100... మఠం భూములను కొనుక్కున్న పేదల స్థలాలను అధికారంలో ఉన్న రాజకీయ పెద్దలకు అప్పజెచే క్రమంలో దాదాపు 100 ఇళ్లను నివాసితులు నిద్రిస్తున్న సమయంలో విద్యుత్తు నిలిపివేసి పేదలు కట్టుకున్న ఇండ్లను దాదాపు 30 జే.సి.బి లు, 200 ట్రాక్టర్స్ మరియు 300 మంది పోలీసు బలగాల సహాయంతో అత్యంత కిరాతకంగా మాఫియా,మావోయిస్టుల శిభిరాలపై దాడులు చేసేలా కూల్చివేయడం జరిగింది. అలాగే హతిరాంజీ మఠంకి సంబంధించిన భూముల వివరాలను బహిర్గతం చేసి వాటిని స్థానిక పెద్దలకు సొంతం చేసి దాని ద్వారా లబ్ది పొందాలని భావిస్తున్న రమేష్ నాయుడుని విచారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ. ఏవో రమేష్ నాయుడు మరియు ఏఈఓ శ్రీనివాసులు రెడ్డి తీసుకుంటున్న చట్ట వ్యతిరేక నిర్ణయాల వల్ల ప్రజలకు హాని జరుగుతుంది. నిజంగా పిట్ పర్సన్ తుమ్మలగుంట మఠం భూముల సంరక్షణే ప్రధాన ధ్యేయంగా ఉంటే క్రింది వాటి మీద ఎందుకు చర్య తీసుకోవడం లేదు.

తుమ్మలగుంటలోని మఠం భూముల్లో ఇదే సర్వే నంబర్ లోని పూరి గుడిసెలు వేసుకున్న వారి ఇండ్లకి ఉదయం నాలుగు గంటలకి కరెంటు నిలిపియాలని ఉత్తర్వులు జారీ చేయడం .

తుమ్మలగుంటలోని మఠం భూముల్లో ఇదే సర్వే నంబర్ లో కొట్టి వేయబడ్డ ఇండ్ల వెనుక భాగంలో 30 ఎకరాల మఠం భూమి రిజిస్టర్ చేసిన సబ్ రిజిస్టర్ మీద ఎటువంటి నిర్ణయం తీసుకోక పోవడం ?

తుమ్మలగుంటలోని మఠం భూముల్లో ఇదే సర్వే నంబర్ లో దాదాపు 1200 ఇండ్లకి నో అబ్జెక్షన్ జారీ చేసిన పంచాయతీ అధికారుల మీద ఎటువంటి చర్య తీసుకోకపోవడం ?

తుమ్మలగుంటలోని మఠం భూముల్లో ఇదే సర్వే నంబర్ లో ఇల్లు కట్టుకున్న వారికి పంచాయతీల నుంచి పన్ను వేసిన అధికారుల మీద ఎటువంటి చర్య తీసుకోకపోవడం.

తుమ్మలగుంటలోని మఠం భూముల్లో ఇదే సర్వే నంబర్ లో ఇల్లు కట్టుకున్న వారికి కరెంటు మీటర్ సప్లై చేసిన ఆఫ్కో అధికారుల మీద ఎటువంటి చర్య తీసుకోకపోవడం ?

తుమ్మలగుంటలోని మఠం భూముల్లో ఇదే సర్వే నంబర్ లో శాశ్వతంగా ఇల్లు కట్టుకున్న రెండంతస్తుల భవనం నుంచి ఏడంతస్తుల భవనం వరకు ఎటువంటి చర్య తీసుకోకపోవడం ?

అలాగే రమేష్ నాయుడుకి సహకరిస్తున్న వారిలో ప్రధములు ఎండోమెంట్ డిపార్ట్మెంట్ లో పనిచేయుచున్న సి హెచ్ శ్రీనివాస రెడ్డి, సదరు వ్యక్తిపై కూడా శాఖాపరంగా చర్యలు తీసుకోని వారిని విదులనుంచి తొలగించాలి. అధికార పార్టీల నాయకులకు వత్తాసు పలుకుతూ మఠం భూములను కనుమరుగు అయ్యేలా చేస్తున్నారు. ఆ విధులు నిర్వర్తించడానికి ఎక్కడో ఉన్న వ్యక్తి ఇక్కడికి డిపుటేషన్ మీద వచ్చి ఇక్కడ పనిచేయడానికి కారణం ఏమిటి దీని వెనుక ఎవరూ ఉన్నారు? ఏ రాజకీయ నాయకుడు ఉన్నారు ?

కావున పై విషయాలన్నీ పరిగణలోకి తీసుకొని మఠం భూములను రోజురోజుకి పెత్తందారులకి, బడా నాయకులకి అమ్ముతూ వారికి తొత్తులుగా వ్యవహరిస్తూ మఠం అధికారి రమేష్ నాయుడు గారిని మరియు ఏఈఓ శ్రీనివాసులు రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో పై స్థాయి వరకు చెరవేసి కేంద్ర విభాగాలను కోరి న్యాయ పోరాటం చేసి తుమ్మలగుంట మఠం భూములను సంరక్షించి పేదలకు న్యాయం చేసే విధంగా అలాగే హతీరాంజీ మఠంలో జరుగుతున్న అన్యాయాలను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. మఠం భూములన్నీ పెద్దల అధీనంలోనే ఉన్నాయి. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బావమరిది ఒకరు తుమ్మలగుంటలోని మఠం భూముల్లో ఇళ్లు కట్టుకున్నారు. వీటిని కొట్టివేసేందుకు అధికారులు యత్నించడం లేదు. నాడూ కొందరిపైనే, అవిలాల పంచాయతీలోని, తుమ్మలగుంట మఠం భూములకు సర్వహక్కులు హథీరాంజీ మఠానికే చెందుతాయని హైకోర్టు 2018లో ఉత్తర్వులిచ్చింది. వీటిని నిషేధిత జాబితాలో పొందుపర్చాలని అప్పటి కలెక్టర్. ప్రొసీడింగ్ జారీ చేశారు. తుమ్మలగుంట ఆక్రమణలు తొలగించాలని మఠం మహంతును కోరారు. 2019లో అధికారులు కొందరి ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిపివేసి కూల్చివేశారు. రెండు, మూడు రోజులు హడావుడి చేసి ఆక్రమణల తొలగింపును పక్కన బెట్టారు. ఒక ముఖ్యనేత ప్రోద్బలంతోనే ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చారనే ఆరోపణలున్నాయి, సదరు వ్యక్తికి సహకరించి తూమ్మలగుంటలోని మఠం భూములను కాపాడి పేద ప్రజలకు న్యాయం చేకూరాలని కోరుకుంటున్నానని చంద్రగిరి నియోజకవర్గ జనసేనపార్టీ సమన్వయకర్త దేవర మనోహర్ అన్నారు.

